# కరెంట్ అఫైర్స్

1. నేషనల్ కౌన్సిల్ ఫర్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన అత్యధికంగా పెట్టుబడులను ఆకర్షించ గల రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల జాబితాలో 2018కిగాను మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం? (ఎన్‌సీఏఈఆర్ 2016 నుంచి ఈ జాబితాను రూపొందిస్తుండగా 2016, 2017లలో గుజరాత్ తొలిస్థానంలో నిలిచింది. తాజా జాబితాలో తమిళనాడు, గుజరాత్ వరుసగా 2, 3 స్థానాల్లో ఉన్నాయి.)

1) హరియాణా 2) ఆంధ్రప్రదేశ్ 3) తెలంగాణ 4) దిల్లీ

2. 2017 – 18 ఆర్థిక సంవత్సరంలో దేశంలో రోజుకు సరాసరి ఎన్ని కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది? (2018, ఆగస్టు 3న కీలక మౌలిక సదుపాయ రంగాలపై ప్రధాని మోదీ దిల్లీలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా నీతి ఆయోగ్ ఈ గణాంకాలను వెల్లడించింది. 2013 – 14లో దేశంలో రోడ్ల నిర్మాణం రోజుకు సగటున 11.67 కిలోమీటర్లు ఉంది.)

1) 25.93 కి.మీ. 2) 26.93 కి.మీ.

3) 27.93 కి.మీ. 4) 28.93 కి.మీ.

3. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) దేశంలోని 23 రాష్ట్రాల్లో 102 నగరాలు అత్యంత కాలుష్యంగా ఉన్నాయని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ సహాయమంత్రి మహేష్ శర్మ 2018, ఆగస్టు 3న వెల్లడించారు.

బి) ఒక డయామీటర్ విస్తీర్ణంలో ఉండే దుమ్మూ, ధూళీ, ఇతర కాలుష్య కారకాల ఆధారంగా ఈ గణాంకాలను వెల్లడించారు.

సి) ఈ 102 నగరాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన 8 నగరాలు ఉన్నట్లు మంత్రి తెలియజేశారు.

డి) ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, కర్నూలు, నెల్లూరు, విజయవాడ, విశాఖపట్నం; తెలంగాణలోని హైదరాబాద్, నల్గొండ, పటాన్ చెరువు అత్యంత కాలుష్యంగా ఉన్నట్లు మంత్రి వెల్లడించారు.

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) ఎ, సి, డి 4) అన్నీ

4. 2018, జులై 30న ఏ దేశంలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు ఎమర్సన్ మాంగాగ్వా తిరిగి విజయాన్ని సాధించాడు? (అధ్యక్షుడు ఎమర్సన్‌కు 50.8 శాతం ఓట్లు, ప్రతిపక్ష నాయకుడు నెల్సన్ చమిసాకు 44.3 శాతం ఓట్లు వచ్చాయి. ఈ దేశాన్ని 37 ఏళ్లపాటు నిరాటంకంగా పరిపాలించిన రాబర్ట్ ముగాబేను గతేడాది నవంబరులో పదవి నుంచి తొలగించిన తర్వాత ఆ దేశంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవే. 2017 నవంబరు నుంచి ఎమర్సన్ మాంగాగ్వా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.)

1) జింబాబ్వే 2) దక్షిణాఫ్రికా 3) జాంబియా 4) కెన్యా

5. అంతర్జాతీయ బ్లాక్ చైన్ కాంగ్రెస్ (ఐబీసీ)ను 2018, ఆగస్టు 3, 4 తేదీల్లో ఎక్కడ నిర్వహించారు?

1) బెంగళూరు 2) హైదరాబాద్ 3) చెన్నై 4) కోల్‌కతా

6. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2018 – 19)లో భారత జీడీపీ వృద్ధి ఎంత శాతంగా నమోదు కావొచ్చని అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం మోర్గాన్ స్టాన్లీ నివేదిక అంచనా వేసింది?

1) 7.3% 2) 7.5% 3) 7.7% 4) 7.9%

7. నేర పరిశోధనలో తెలంగాణ పోలీసులకు బ్రహ్మాస్త్రం లాంటి ముఖ కవళికల గుర్తింపు విధానాన్ని (ఎఫ్ఆర్ఎస్) రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి హైదరాబాద్‌లో ఏ రోజున ఆవిష్కరించారు?

1) 2018, ఆగస్టు 1 2) 2018, ఆగస్టు 2

3) 2018, ఆగస్టు 3 4) 2018, ఆగస్టు 4

8. 2018, ఆగస్టు 2న తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఎన్ని పంచాయతీలు ఏర్పడ్డాయి?

1) 4178 2) 4278 3) 4378 4) 4478

**9.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టనున్న నిరుద్యోగ భృతికి సంబంధించిన పథకాన్ని ఏ పేరుతో పిలుస్తున్నారు? (నిరుద్యోగులకు నెలకు రూ.1000 చొప్పున ఏటా రూ.1400 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేయనుంది.)

1) ముఖ్యమంత్రి యువ నేస్తం
2) చంద్రన్న యువ నేస్తం
3) తెలుగు యువత నేస్తం
4) తెలుగు నిరుద్యోగ సంజీవని

**10.** 2018, ఆగస్టు 4న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ విశ్వవిద్యాలయంలో 'జ్ఞానభేరి' కార్యక్రమాన్ని ప్రారంభించారు? (సమర్థ నైపుణ్య వనరుల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే కాకుండా మానవ సంపదను పెంపొందించడం, తద్వారా విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం. ఉన్నత విద్యకు సంబంధించి ప్రభుత్వ ఇనిషియేటివ్స్‌ను యూనివర్సిటీల్లోని విద్యార్థులకు తెలియజేయడం, వాటిపై అవగాహన కల్పించడం. విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం 'జ్ఞానభేరి' కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.)

1) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
2) శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం
3) ఆంధ్ర విశ్వవిద్యాలయం
4) శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం

**11.** ప్రపంచంలోనే తొలిసారిగా ఒక ట్రిలియన్ (లక్ష కోట్లు) డాలర్ల (సుమారు రూ.69 లక్షల కోట్లు) మార్కెట్ విలువ సాధించిన కంపెనీగా 2018, ఆగస్టు 2న ఏ కంపెనీ రికార్డు సృష్టించింది? (1976లో ఈ సంస్థను స్థాపించారు.)

1) అమెజాన్ 2) మైక్రోసాఫ్ట్ 3) ఫేస్‌బుక్ 4) యాపిల్

**12.** తమ దేశంలో అక్రమంగా ఉంటున్న విదేశీ కార్మికులకు క్షమాభిక్ష కార్యక్రమాన్ని ప్రకటించిన దేశం? (జరిమానాలు, జైలు శిక్షలు లేకుండానే స్వదేశానికి వెళ్లే అవకాశాన్ని వారికి కల్పించింది. ఇది ఆగస్టు 1 నుంచి అక్టోబరు 31 వరకు మూడు నెలలపాటు అమల్లో ఉంటుంది.)

1) సౌదీ అరేబియా 2) ఈజిప్ట్ 3) యూఏఈ 4) ఖతార్

**13.** 2018 ఆగస్టులో ఎయిర్ ఇండియా బోర్డు డైరెక్టర్‌గా ప్రభుత్వం ఎవరిని నియమించింది? (పదవీకాలం మూడేళ్లు)

1) కుమార మంగళం బిర్లా
2) వై.సి. దేవేశ్వర్
3) ముఖేశ్ అంబానీ
4) కుమార మంగళం బిర్లా, వై.సి. దేవేశ్వర్

**14.** అనంతపురం జిల్లా రామగిరి మండలంలోని పేరూరులో ఎగువ పెన్నా జలాశయానికి కృష్ణా జలాలు తరలించే పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ రోజున శంకుస్థాపన చేశారు?

1) 2018, ఆగస్టు 1
2) 2018, ఆగస్టు 2
3) 2018, ఆగస్టు 3
4) 2018, ఆగస్టు 4

**15.** నాలుగో విడత హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రోజున గజ్వేల్‌లో లాంఛనంగా ప్రారంభించారు? (గజ్వేల్‌లో రికార్డు స్థాయిలో ఒకే రోజు 1,39,000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.)

1) 2018, ఆగస్టు 1
2) 2018, ఆగస్టు 2
3) 2018, ఆగస్టు 3
4) 2018, ఆగస్టు 4

**16.** లంచం ఇచ్చేవారికి గరిష్ఠంగా ఏడేళ్ల వరకు జైలుశిక్ష విధించడానికి ఉద్దేశించిన నూతన చట్టానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఎప్పుడు ఆమోదం తెలిపారు? (బలవంతపు పరిస్థితుల్లో లంచం ఇవ్వాల్సి వచ్చిన వారిని రక్షించేలా చట్టంలో ఒక నిబంధనను చేర్చారు. లంచం పుచ్చుకునే వారికి కనీస కారాగార శిక్షను మూడేళ్లుగా నిర్ణయించారు.)

1) 2018, జులై 30
2) 2018, జులై 31
3) 2018, ఆగస్టు 1
4) 2018, ఆగస్టు 2

**17.** మూకీ నుంచి డిజిటల్ వరకు భారతీయ సినిమా గమనంలో భాగమైన ప్రముఖ నిర్మాత కోటిపల్లి రాఘవ (104) 2018, జులై 31న ఎక్కడ మరణించారు? (1913, డిసెంబరు 9న కాకినాడ సమీపంలోని కోటిపల్లిలో జన్మించారు. మూకీ సినిమాల కాలంలో చిత్రీకరణలకు ఉపయోగించే ట్రాలీని తోసే కార్మికుడిగా ప్రయాణం మొదలు పెట్టిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి నిర్మాతగా మారి అత్యుత్తమ చిత్రాలను రూపొందించారు. వందేళ్లకు పైబడిన భారతీయ సినిమా రంగంతో తొంభయ్యేళ్లకు పైగా ప్రయాణం చేశారు.)

1) చెన్నై 2) హైదరాబాద్ 3) విజయవాడ 4) ముంబయి

**18.** రాజీవ్‌గాంధీ జాతీయ సద్భావన పురస్కారాన్ని 2018కిగాను ఎవరికి ప్రకటించారు?

1) గోపాలకృష్ణ గాంధీ 2) దలైలామా

3) శ్రీశ్రీ రవిశంకర్ 4) గోపాలకృష్ణ గాంధీ, దలైలామా

**జవాబులు**

1-4; 2-2; 3-4; 4-1; 5-2; 6-2; 7-2; 8-3; 9-1; 10-2; 11-4; 12-3; 13-4; 14-1; 15-1; 16-2; 17-2; 18-1.

## ఎన్‌సీబీసీ బిల్లుకు రెండు సభల ఆమోదం

★ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్‌సీబీసీ)కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించడానికి ఉద్దేశించిన 123వ రాజ్యాంగ సవరణ బిల్లును రాజ్యసభ ఆగస్టు 6న 156 – 0 ఓట్ల ఆధిక్యంతో ఆమోదించింది. దీనికి లోక్‌సభ ఆగస్టు 2న 406 – 0 ఓట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

★ రాజ్యసభ గత ఏడాది జులైలో ఈ బిల్లుకు సబంధించి సూచించిన సవరణలను లోక్‌సభ తిరస్కరించి, మరికొన్ని సవరణలతో మళ్లీ ఎగువ సభకు పంపింది. దీన్ని ఇప్పుడు రాజ్యసభ ఆమోదించింది.

★ 'జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చట్టం – 1993' ప్రకారం ఎన్‌సీబీసీని 1993, ఆగస్టు 14న కేంద్ర సామాజిక న్యాయ – సాధికారత మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు.

★ బీసీల జాతీయ కమిషన్‌కు రాజ్యాంగ భద్రత కల్పించడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం. ఇది పూర్తిగా కేంద్రానిది. ఒక నిర్దిష్ట కులాన్ని జాబితాలో చేర్చాలా, తొలగించాలా అనేది మాత్రమే కేంద్రానికి ఎన్‌సీబీసీ సిఫార్సు చేస్తుంది.

## రామన్ మెగసెసె పురస్కారం - 2018

☛ ప్రతిష్ఠాత్మక రామన్ మెగసెసె పురస్కారం ఈ ఏడాది ఇద్దరు భారతీయులను వరించింది. వీధులే ఆవాసాలుగా తిరిగే మానసిక రోగులకు స్వాంతన చేకూర్చడంలో విశేష కృషి చేస్తున్న ముంబయికి చెందిన మానసిక వైద్య నిపుణుడు భరత్ వట్వానీ; సృజనాత్మక అభ్యసన పద్ధతులతో లద్దాఖ్ యువతలో విద్య, జీవన నైపుణ్యాలను మెరుగుపరచడానికి కృషి చేస్తున్న సోనమ్ వాంగ్ చుక్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

☛ శ్రద్ధ రిహాబిలిటేషన్ ఫౌండేషన్‌ను భరత్ వట్వానీ, స్టూడెంట్స్ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లద్దాఖ్ (సెక్‌మాల్)ను వాంగ్‌చుక్ స్థాపించారు.

☛ ఈ ఇద్దరితోపాటు యూక్‌చాంగ్ (కంబోడియా), మరియా డిలార్డెస్ మార్టిన్స్ క్రుజ్ (తూర్పు తైమూర్), హావార్డ్ డీ (ఫిలిప్పీన్స్), వోథి హువాంగ్ యెన్‌రామ్ (వియత్నాం)లకు కూడా ఈ ఏడాది మెగసెసె పురస్కారాలను ప్రకటించారు.

## పార్లమెంటేరియన్ అవార్డ్స్

★ 2018, ఆగస్టు 1న దిల్లీలోని పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారాలను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ తదితరులతోపాటు పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు. 2013 నుంచి 2017 వరకు ఈ పురస్కారాలు ప్రదానం చేశారు. 2013 – నజ్మా హెప్తుల్లా, 2014 – హుకుమ్ దేవ్ నారాయణ్ యాదవ్, 2015 – గులామ్ నబీ ఆజాద్, 2016 – దినేష్ త్రివేది, 2017 – భర్తృహరి మెహతాబ్

★ ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారాలను 1992 నుంచి ప్రదానం చేస్తున్నారు. ఇంద్రజిత్ గుప్తా ఈ పురస్కారాన్ని తొలిసారిగా అందుకున్నారు.

**రచయిత: సీఎచ్. కృష్ణ ప్రసాద్**